నిరుపేదలకు జగనన్న విద్యా కానుక గొప్ప వరం

పులివెందుల టౌన్ : నిరుపేద విద్యార్థులకు జగనన్న విద్యా కానుక గొప్ప వరమని వైఎస్సార్‌సీపీ నేత వైఎస్ మధురెడ్డి పేర్కొన్నారు. సోమవారం పట్టణంలోని న్యాక్ బిల్డింగ్ వద్ద ఉన్న ప్రభుత్వ ఉన్నత పాఠశాల (సత్రంబడి) రవీంద్రనాథ ఉన్నత పాఠశాలల విద్యార్థులకు వైఎస్సార్‌సీపీ నేత వైఎస్ మధురెడ్డి మార్కెట్ యార్డు చైర్మన్ చిన్నప్పతో కలిసి జగనన్న విద్యా కానుక కిట్లను పంపిణీ చేసి మాట్లాడారు. ప్రతి పేద విద్యార్థి ఉన్నతంగా చదివి గొప్ప ప్రయోజకులు కావాలన్నదే జగనన్న లక్ష్యమన్నారు. కార్పొరేట్ విద్యకు ఏమాత్రం తక్కువ కాకుండా అన్ని వసతులు కల్పించడమే కాకుండా నాడు–నేడు కింద పాఠశాలల రూపురేఖల్ని మార్చేసిన ఘనత సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికే దక్కుతుందన్నారు. అలాగే అహోబిలాపురం ఉన్నత పాఠశాలలో మున్సిపల్ చైర్మన్ వరప్రసాద్ నాల్గవ వార్డు కౌన్సిలర్ పార్నపల్లె కిశోర్‌తో కలిసి విద్యార్థులకు జగనన్న విద్యా కానుక కిట్లను పంపిణీ చేశారు. కార్యక్రమాలలో మున్సిపల్ కమిషనర్ నరసింహారెడ్డి, వైఎస్సార్‌సీపీ నాయకులు రవీంద్రనాథరెడ్డి, పెద్ది రాజు, సోపాల వీరా, చంద్రమౌళి, దశరథరామిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

సింహాద్రిపురంలో..

సింహాద్రిపురం : స్థానిక జిల్లా పరిషత్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో సోమవారం హెడ్మాస్టర్ ఉమా మహేశ్వరి అధ్యక్షతన విద్యార్థులకు ఎంపీడీఓ కృష్ణమూర్తి, తహసీల్దార్ మహబూబ్‌బాషాలు జగనన్న విద్యా కానుక కిట్లను పంపిణీ చేశారు. మండల వ్యాప్తంగా 38 ప్రభుత్వ పాఠశాలలకు చెందిన 2181 మంది విద్యార్థులకు జగనన్న విద్యా కమిటీల ద్వారా జగనన్న విద్యా కానుక కిట్లను పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఏపీఎం మంజునాథ, ఎంఐఎస్ కో ఆర్డినేటర్ అరవింద్, పాఠశాల సిబ్బంది, పాల్గొన్నారు.

వేంపల్లెలో..

వేంపల్లె : స్థానిక ఉర్దూ ప్రాథమిక పాఠశాలలో సోమవారం జగనన్న విద్యా కానుక కిట్లను వేంపల్లె గ్రామ సర్పంచ్ ఆర్.శ్రీనివాసులు పంపిణీ చేసి మాట్లాడారు. సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి విద్యకు అధిక ప్రాధాన్యత ఇస్తున్నారన్నారు. ప్రతి విద్యార్థి ప్రభుత్వం అందిస్తున్న విద్యా, సంక్షేమ పథకాలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ఎంపీటీసీలు భారతి, కటిక చంద్రశేఖర్, బాబాషరీఫ్, వైఎస్సార్‌సీపీ నాయకులు కసిరెడ్డి ఆదినారాయణరెడ్డి, హెడ్మాస్టర్ ఆంజనేయులు, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

వేములలో..

వేముల : రాష్ట్రంలోని ప్రతి పేద విద్యార్థి చదువుకోవాలన్నదే సీఎం వైఎస్ జగన్ లక్ష్యమని వైఎస్సార్‌సీపీ మండల ఇన్‌చార్జి నాగేళ్ల సాంబశివారెడ్డి, ఎంపీపీ గంగాదేవిలు పేర్కొన్నారు. సోమవారం మండలంలోని వి.కొత్తపల్లె, వేములలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల విద్యార్థులకు జగనన్న విద్యా కానుక కిట్లను వారు పంపిణీ చేసి మాట్లాడారు. నాణ్యమైన విద్యా బోధన అందించి విద్యాభివృద్ధికి కోసం సీఎం వైఎస్ జగన్ సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టారన్నారు. పేదరికం చదువుకు అడ్డుకాకూడదనే రూ.2600లు విలువ చేసే కిట్లను విద్యార్థులకు అందించి వారి భవిష్యత్‌కు బాటలు వేస్తున్నారన్నారు.

సీఎం జగన్ మీ కోసం ప్రవేశపెట్టిన పథకాలను సద్వినియోగం చేసుకుని ఉన్నతస్థానాలకు చేరుకోవాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో మండల స్పెషలాఫీసర్ అర్జునరావు, ఎంపీడీఓ విజయరాఘవరెడ్డి, ఎంఈఓ చంద్రశేఖరరావు, సర్పంచ్‌లు గంగరాజు, రామాంజనమ్మ, ఏపీఎం జిలాని, హెచ్‌ఎం నరసింహరాజు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

తొండూరులో..

తొండూరు : మండలంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు జగనన్న విద్యా కానుక కిట్లు పంపిణీ చేసినట్లు ఎంఈఓ భాస్కర్‌రెడ్డి తెలిపారు. ఆయా పాఠశాలల హెచ్‌ఎంల చేతులమీదుగా విద్యార్థులకు పంపిణీ చేశారు.

చక్రాయపేటలో..

చక్రాయపేట : మండలంలోని చక్రాయపేట, నాగలగుట్టపల్లె, చిలేకాంపల్లె, మహదేవపల్లె, కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం తదితర పాఠశాలల్లో విద్యార్థులకు జగనన్న విద్యా కానుక కిట్లను జడ్పీటీసీ సభ్యుడు శివప్రసాదరెడ్డి, ఎంపీపీ మాధవీబాలకృష్ణలు పంపిణీ చేసి మాట్లాడారు. మండలంలోని 2789 మంది విద్యార్థులకు జగనన్న విద్యాకానుక కిట్లను పంపిణీ చేశామన్నారు. కార్యక్రమంలో మండల సమన్వయకర్త ఓబుళరెడ్డి, తహసీల్దారు రాజసింహనరేంద్ర, ఎంపీడీవో శివారెడ్డి, ఎంఈవో రవీంద్రనాయక్, సర్పంచులు, ఎంపీటీసీ సభ్యులు విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

లింగాలలో..

లింగాల : స్థానిక జిల్లా పరిషత్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో సోమవారం మండల విద్యా శాఖ ఆధ్వర్యంలో జగనన్న విద్యా కానుక కిట్లను ఎంపీపీ అమృత విద్యార్థులకు పంపిణీ చేసి మాట్లాడారు. విద్యార్థుల బంగారు భవిష్యత్‌కు బాటలు వేస్తూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పథకాలను అందిస్తున్నారన్నారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ మండల నాయకులు అంబకపల్లె బాబురెడ్డి, ఎంఈఓ వెంటనారాయణరెడ్డి, పాఠశాల హెడ్మాస్టర్ ప్రసాద్, తహసీల్దార్ లక్ష్మీనారాయణ, వికలాంగుల నెట్‌వర్క్ రాష్ట్ర అధ్యక్షుడు రఘునాథరెడ్డి, ఐసీడీఎస్ సూపర్‌వైజర్ సరస్వతి, గ్రామ సర్పంచ్ జులు బాకర్, పాఠ



పులివెందులలో విద్యా కానుక కిట్లను అందిస్తున్న వైఎస్ మధురెడ్డి



పులివెందులలో కిట్లను పంపిణీ చేస్తున్న మున్సిపల్ చైర్మన్ వరప్రసాద్

శాల ఉపాధ్యాయులు, ఎంపీడీఓ కార్యాలయ సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

కమలాపురంలో..

కమలాపురం : ప్రభుత్వ బడుల్లోనే నాణ్యమైన విద్య అందుతోందని మండల తహసీల్దార్ ఎండీ అలీఖాన్, మండల స్పెషలాఫీసర్ నరసింహారెడ్డి తెలిపారు. సోమవారం స్థానిక జడ్పీ గరల్స్ హైస్కూల్ లో జరిగిన జగనన్న విద్యా కానుక కిట్ల పంపిణీ కార్యక్ర



వీఎన్‌పల్లెలో విద్యార్థులకు కిట్‌లను అందజేస్తున్న ఎమ్మెల్యే రవీంద్రనాథ్‌రెడ్డి

మానికి వారు ముఖ్య అతిథులుగా హాజరై విద్యార్థులకు కిట్లు అందజేసి మాట్లాడారు. పాఠశాలల ప్రారంభం నాడే రాష్ట్ర వ్యాప్తంగా విద్యార్థులందరికీ కిట్లు పంపిణీ చేయడం హర్షణీయం అన్నారు. కార్యక్రమంలో ఎంపీడీఓ చలపతి, కమలాపురం నగర కమిషనర్ రాజశేఖర్, పాఠశాల హెచ్‌ఎం సరస్వతి, విద్యార్థులు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు. అలాగే మండలంలోని అన్ని పాఠశాలల్లో ముఖ్య అతిథుల చేతుల మీదుగా జగనన్న కిట్లు విద్యార్థులకు అందజేశారు.

పెండ్లిమర్రిలో..

పెండ్లిమర్రి : స్థానిక జిల్లా పరిషత్ హైస్కూల్‌లో సోమవారం జెడ్పీ వైస్ చైర్మన్ బాలయ్య, వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ చంద్రారెడ్డిల ఆధ్వర్యంలో విద్యార్థులకు జగనన్న విద్యా కానుక కిట్లు పంపిణీ చేసి వారు మాట్లాడారు. సీఎం వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి విద్యారంగానికి అధిక ప్రాధాన్యత ఇచ్చి జగనన్న విద్యా కానుక, జగన్న గోరు ముద్ద, నాడు–నేడు కార్యక్రమం ద్వారా ప్రభుత్వ పాఠశాలలను అభివృద్ధి చేస్తున్నాడన్నారు. మండలంలో 3701 మంది విద్యార్థులకు జగనన్న విద్యాకానుక కిట్లు అందజేసినట్లు ఎంఈఓ సుజాత తెలిపారు. కార్యక్రమంలో తహసీల్దార్ ఉదయభాస్కర్‌రాజు, సర్పంచ్ నాగమల్లారెడ్డి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

వీరపునాయునిపల్లెలో..

వీరపునాయునిపల్లె : నేటి బాలలే రేపటి భావి భారత పౌరులని ఎమ్మెల్యే రవీంద్రనాథ్‌రెడ్డి అన్నారు. సోమవారం ఆయన మండల విద్యాశాఖ అధికారి జాఫర్ సాధిక్ ఆధ్వర్యంలో గంగిరెడ్డిపల్లె జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జగనన్న విద్యా కానుక కిట్లను పంపిణీ చేసి మాట్లాడారు. గ్రామీణ ప్రాంతాల్లోని విద్యార్థులకు మంచి విద్యను అందించాలన్నదే ముఖ్యమంత్రి ధ్యేయమన్నారు. నిరుపేద విద్యార్థులు కూడా ఇంగ్లీష్ మీడియం చదవాలన్న సంకల్పంతో ప్రభుత్వ పాఠశాలల్లో ఇంగ్లీష్ మీడియం ప్రవేశ పెట్టడం జరిగిందన్నారు. ప్రైవేటు పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలను నాడు–నేడుతో పాఠశాలల రూపు రేఖలు మార్చాడన్నారు. సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మీ మీద పెట్టుకున్న నమ్మకాన్ని వమ్ము చేయకుండా బాగా చదువుకుని మంచి ఉన్నత స్థానాలకు చేరుకోవాలని ఆయన కోరారు. కార్యక్రమంలో మండల అధ్యక్షుడు రఘునాథరెడ్డి, మైనింగ్, సివిల్ సప్లై డైరెక్టర్లు వీరప్రతాప్‌రెడ్డి, గోపాల్‌రెడ్డి, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లితండ్రులు పాల్గొన్నారు.

చెన్నూరులో..

చెన్నూరు : స్థానిక జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో సోమవారం జగనన్న విద్య కానుక కిట్లను మండల ప్రత్యేక అధికారి వెంకటసుబ్బయ్య, ఎంపీపీ చీరల సురేష్‌యాదవ్ విద్యార్థులకు పంపిణీ చేసి మట్లాడారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి విద్యార్థుల బంగారు భవిష్యత్తు బాట వేశారన్నారు. కార్యక్రమంలో మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ జి.ఎన్. భాస్కర్‌రెడ్డి, తహసీల్దార్ సరస్వతి, ఎంపీడీఓ సురేష్‌బాబు, ఏపీఎం గంగాధర్, ఏఈ మురళీకష్ణ, సర్వశిక్ష అభియాన్ డీఈ సుధాకర్‌రెడ్డి, పాఠశాల విద్యా కమిటీ చైర్మన్‌లు, మిట్టకేశవరెడ్డి, లోమడ లక్ష్మీదేవి, ఎంపీటీసీ చంద్ర, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

పెద్దముడియంలో..

పెద్దముడియం : మండల వ్యాప్తంగా ఉన్న 38 ప్రభుత్వ పాఠశాలల్లో ఉన్న 2105 మంది విద్యార్థులకు జగనన్న విద్యా కానుక కిట్లను పంపిణీ చేసినట్లు మండల విద్యాధికారి శివప్రసాద్ తెలిపారు. పెద్దపసుపుల గ్రామంలో ఉన్న కస్తూర్బా, జెడ్‌పి. ఉన్నత పాఠశాలలో మండల ప్రత్యేకాధికారి వెంకటేశ్వర్లు, మార్కెట్ యార్డు చైర్మన్ పి.వి. రమణారెడ్డి విద్యార్థులకు జగనన్న విద్యా కానుక కిట్లను, అలాగే జగనన్న ఆణిముత్యాల కింద పాఠశాలలో పదవ తరగతిలో ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానంలో నిలిచిన విద్యార్థుల కింద నగదు బహుమతి అందజేశారు. కార్యక్రమంలో తహసీల్దార్ జ్యోతి రత్నకుమారి, ఎంపీడీవో వెంకటరమణయ్య, సర్పంచ్ కటారు నిర్మల, ఉప సర్పంచ్ బాపతి రమణారెడ్డి, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

జమ్మలమడుగులో..

జమ్మలమడుగు : మండల పరిధిలోని మోరగుడి జిల్లా పరిషత్ ఉన్నతపాఠశాలలో ఎంఈఓ క్రిష్టఫర్ అధ్యక్షతన విద్యార్థులకు ఆర్డీఓ జి.శ్రీనివాసులు జగనన్న విద్యాకానుక కిట్లను పంపిణీ చేసి మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో నాడు నేడు కింద ప్రభుత్వ పాఠశాలల కార్పొరేట్ స్థాయిలో ఉన్నాయన్నారు. తల్లిదండ్రులు ఆలోచించి తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించాలన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకున్న విద్యార్థులకు పదవ తరగతిలో ట్రిపుల్ ఐటీలో ప్రాధాన్యత ఉంటుందన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ కొండయ్య, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

మైలవరంలో..

జమ్మలమడుగు రూరల్ (మైలవరం) : మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జగనన్న విద్యాకానుక కిట్లను ఎంపీడీఓ వై.రామచంద్రారెడ్డి సోమవారం పంపిణీ చేసి మాట్లాడారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులకు సరైన సౌకర్యాలు లేక విద్యార్థులు ఇబ్బందులు పడేవారని అయితే ప్రస్తుత ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వ పాఠశాలలను ప్రక్షాళన చేసి నూతన భవనాలను నిర్మించారన్నారు. మండలంలో 4,271 మంది విద్యార్థులకు కిట్లనుఅందజేశామన్నారు. కార్యక్రమంలో తహసీల్దార్ తిరుపతయ్య, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఎర్రగుంట్లలో..

ఎర్రగుంట్ల : పట్టణంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో ఎంఈఓ సుబ్బరావు, హెచ్‌ఎం రామాంజనేయరెడ్డిలతో కలసి మండల జెడ్పీటీసీ తమ్మిశెట్టి బాలయ్య విద్యార్థులకు జగనన్న విద్యాకానుక కిట్లను పంపిణీ చేసి మాట్లాడారు. అలాగే ముద్దనూరు రోడ్డులోని ప్రాథమికోన్నత పాఠశాలలో హెచ్‌ఎం సుబ్బిరెడ్డి ఆధ్వర్యంలో ఎంఈఓ సుబ్బరావు విద్యా కానుక కిట్లను పంపిణీ చేశారు. రాణీవనంలో ఉన్న జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 20వ వార్డు కౌన్సిలర్ మహమ్మద్ ఆలీ ఆధ్వర్యంలో విద్యార్థులకు కిట్లను పంపిణీ చేశారు.

ముద్దనూరులో..

ముద్దనూరు : స్థానిక జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో సోమవారం మాజీ ఎంపీపీ మునిరాజారెడ్డి, మండల విద్యాశాఖాధికారి విజయభాస్కర్‌రెడ్డిలు విద్యాకానుక కిట్లను పంపిణీ చేశారు. మండలంలో ఈ విద్యాసంవత్సరానికి మొత్తం 2767 మంది విద్యార్థులకు కిట్లను పంపిణీ చేసినట్లు ఎంఈవో తెలిపారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు వెంకటేశ్వర్లు, పీఈటీ మాధవరెడ్డి, పార్టీ నాయకులు శ్రీధర్‌రెడ్డి, గుర్రప్ప, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

కొండాపురంలో..

కొండాపురం : స్థానిక జిల్లాపరిషత్ ఉన్నతపాఠశాలలో జగన్న విద్యాకానుకను మండల విద్యాశాఖ అధికారి ఎం.ఓబులేసు, ఎంపీడీఓ నాగప్రసాదు, మండల తహసీల్దార్ శోభనబాబులు పంపిణీని చేసి మాట్లాడారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు రామయ్య తదితరులు పాల్గొన్నారు.



సింహాద్రిపురంలో కిట్లను పంపిణీ చేస్తున్న ఎంపీడీఓ, తహసీల్దార్



వేంపల్లెలో కిట్లను అందిస్తున్న సర్పంచ్ శ్రీనివాసులు



కమలాపురంలో విద్యార్థులకు జగనన్న కిట్లు అందిస్తున్న అధికారులు



జమ్మలమడుగులో జగనన్న కిట్లు పంపిణీ చేస్తున్న ఆర్డీఓ



లింగాలలో కిట్లును అందిస్తున్న ఎంపీపీ అమృత



వేములలో కిట్లను పంపిణీ చేస్తున్న మండల ఇన్‌చార్జి, ఎంపీపీ



చెన్నూరులో కిట్లను అందజేస్తున్న ఎంపీపీ చీర్ల సురేష్‌యాదవ్



చక్రాయపేటలో కిట్లను పంపిణీ చేస్తున్న వైఎస్‌ఆర్‌సీపీ నేతలు



పెండ్లిమర్రిలో కిట్లు అందజేస్తున్న జెడ్పీ వైస్ చైర్మన్ బాలయ్య

క్లుప్తంగా

ఘనంగా మండల పూజ



హోమగుండ కార్యక్రమంలో భక్తులు

లింగాల : స్థానిక కోదండరామస్వామి దేవాలయంలో సోమవారం 41రోజుల మండల పూజ కార్యక్రమాన్ని ఆలయ అర్చకులు సూర్యనారాయణ శాస్త్రి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. కొత్తగా ప్రతిష్టించిన పెద్దమ్మ దేవతకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

ఇంటర్మీడియట్‌కు అడ్మిషన్లు ప్రారంభం

చెన్నూరు : స్థానిక జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల(హైస్కూల్ ప్లస్) నందు ప్రారంభించిన ఇంటర్మీడియట్ బైపీసీ, ఎంపీసీ తరగతులకు అడ్మిషన్లు ప్రారంభమైనట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు పి.రత్నాదేవి తెలిపారు. ఇందులో బైపీసీ, ఎంపీసీ తరగతులకు సంబంధించి అనుభవజ్ఞులైన అధ్యాపకులచే మంచి విద్యా బోధన ఉంటుందని తెలిపారు.

తాగునీటి సరఫరా నిలిపివేత

సింహాద్రిపురం : మండల వ్యాప్తంగా మంగళవారం నుంచి రెండు రోజులపాటు తాగునీటి సరఫరా నిలిపివేస్తున్నామని ఆర్‌డబ్ల్యూఎస్ ఎస్‌ఈ శివారెడ్డి తెలిపారు. సోమవారం ఆయన తెలుపుతూ సీబీఆర్ నుంచి వస్తున్న నీటికి సంబంధించిన పైపుల మరమ్మతుల కారణంగా రెండురోజులపాటు నీటి సరఫరాకు అంతరాయం ఉంటుందన్నారు. మండల ప్రజలు గమనించి సహకరించాలని కోరారు.

ప్రజల సమస్యలను వెంటనే పరిష్కరించాలి

పులివెందుల టౌన్ : మున్సిపాలిటీ పరిధిలో నెలకొన్న ప్రజల సమస్యలను వెంటనే పరిష్కరించాలని మున్సిపల్ ఇన్‌చార్జి వైఎస్ మనోహర్‌రెడ్డి అధికారులకు సూచించారు. సోమవారం పట్టణ పరిధిలోని పార్నపల్లె రోడ్డు, సరస్వతి విద్యా మందిరం ప్రాంతాలలో మున్సిపల్ కమిషనర్ నరసింహారెడ్డితో కలిసి ఆయన పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన సర్వసతి విద్యా మందరం వద్ద ఉన్న ప్రహరీ గోడ సమస్యను అధికారులతో మాట్లాడి పరిష్కరించారు. అలాగే నీటి సరఫరా, వీధిలైట్ల నిర్వహణ, ఇంటింటికి చెత్తను సేకరించే వాహనాలు సమయానికి వస్తున్నాయా లేదా అని అక్కడి మహిళలను అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో టౌన్



ప్రజల సమస్యలను అడిగి తెలుసుకుంటున్న వైఎస్ మనోహర్‌రెడ్డి

ప్లానింగ్ అధికారి అజయ్‌కుమార్, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

బాల కార్మిక వ్యవస్థను రూపు మాపాలి

కమలాపురం : బాల కార్మికులు లేని మండలంగా తీర్చిదిద్దాలని ఐసీడీఎస్ సీడీపీఓ సుజామణి తెలిపారు. సోమవారం ప్రపంచ బాలకార్మికుల వ్యతిరేక దినోత్సవాన్ని పురస్కరించుకుని ఆమె ఐసీడీఎస్ సిబ్బంది, ఎంఎస్‌కేలతో ర్యాలీ నిర్వహించి మాట్లాడారు. బాలలను పనుల్లో పెట్టుకోవడం చట్ట రీత్యా నేరం అన్నారు. హోటళ్లు, వెల్డింగ్ షాపులు తదితర దుకాణాలల్లో బాలలను పనుల్లో పెట్టుకున్న వారిపై కేసులు నమోదు చేస్తారన్నారు. ఎక్కడైనా 14 ఏళ్ల లోపు పిల్లలు పనుల్లో ఉంటే వారిని ఉచిత నిర్బంధ విద్య అందించడానికి ప్రతి ఒక్కరు కృషి



ర్యాలీ నిర్వహిస్తున్న ఐసీడీఎస్ సిబ్బంది

చేయాలన్నారు. కార్యక్రమంలో ఐసీడీఎస్ సూపర్‌వైజర్లు, వర్కర్లు, హెల్పర్లు, ఎంఎస్‌కేలు పాల్గొన్నారు.

ప్రారంభమైన విగ్రహ ప్రతిష్ట మహోత్సవం

కమలాపురం : మండల పరిధిలోని కొండాయపల్లెలో నూతనంగా నిర్మించిన సీతారామ లక్ష్మణ హనుమత్ దేవస్థాన విగ్రహ ప్రతిష్టా మహోత్సవం ఘనంగా ప్రారంభమైంది. మెదటి రోజు సోమవారం ఆలయ కమిటీ సభ్యులు, గ్రామ ప్రజల ఆధ్వర్యంలో ప్రముఖ వేద పండితుల మంత్రోచ్ఛారణల మధ్య వైభవంగా నిర్వహించారు. భక్తులు తరలివచ్చి ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తులకు అన్నదాన తీర్థ ప్రసాదాలు పంచి పెట్టారు.

తులసిరెడ్డి వ్యాఖ్యలు అర్థరహితం

వేంపల్లె : భారతీయ జనతా పార్టీపై కాంగ్రెస్‌పార్టీ రాష్ట్ర మీడియా కన్వీనర్ తులసిరెడ్డి చేసిన వ్యాఖ్యలు అర్థ రహితమని బీజేవైఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గాలి హరిప్రసాద్ పేర్కొన్నారు. సోమవారం వేంపల్లెలో ఆయన బీజేపీ నాయకులతో కలిసి విలేకరుల సమావేశం నిర్వహించి మాట్లాడారు. బీజేపీ 9 ఏళ్లుగా సుపరిపాలన అందిస్తూ ప్రజల సంక్షేమం కోసం అనేక పథకాలకు శ్రీకారం చుట్టి దేశ ప్రజల సమస్యలను పరిష్కరిస్తుంటే అది ఓర్వలేని కాంగ్రెస్ పార్టీ నాయకుడు తులసిరెడ్డి కంటికి మాత్రమే కనపడలేదన్నారు.

ప్రతి కుటుంబానికి సంక్షేమ పథకాలు

ఎమ్మెల్యే పి.రవీంద్రనాథ్‌రెడ్డి

పెండ్లిమర్రి : ప్రతి కుటుంబానికి సంక్షేమ పథకాలు అందించిన ఘనత ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికే దక్కుతుందని ఎమ్మెల్యే పి.రవీంద్రనాథ్‌రెడ్డి పేర్కొన్నారు. సోమవారం వెల్లటూరు గ్రామ సచివాలయం పరిధిలోని వెల్లటూరు గ్రామంలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ఆయన ఇంటింటికీ తిరిగి ప్రభుత్వ సంక్షేమ పథకాలు సక్రమంగా అందుతున్నాయాలేదా అని ప్రజలను అడిగి తెలుసుకున్నారు. కొందరు రైతు భరోసా, పింఛన్, రేషన్‌కార్డులు, విద్యుత్ సమస్య ఉందని అడిగారు. వారికి సంక్షేమ పథకాలు ఎందుకు రాలేదని అధికారులను అడిగి తెలుసుకుని సత్వరం వాటి సమస్యలను పరిష్కరించాలని ఆదేశించారు. కార్యక్రమంలో ఆగ్రోకార్పొరేషన్ డైరెక్టర్ చావలి శివ, వ్యవసాయ సలహా మండలి అధ్యక్షుడు రమణారెడ్డి, సర్పంచ్ మస్తాన్‌బి, వైఎస్సార్‌సీపీ నాయకులు లక్ష్మిరెడ్డి, హుస్సేన్, సుదర్శన్‌రెడ్డి, గురివిరెడ్డి, విశ్వం, సుబ్బరాయుడు, నాగార్జునరెడ్డి, ఎంపీడీఓ జగన్‌మోహన్‌రెడ్డి, తహసీల్దార్, ఉదయభాస్కర్‌రాజు, సర్పంచ్‌లు, ఎంపీటీసీ సభ్యులు, అన్ని శాఖల అధికారులు పాల్గొన్నారు.



ప్రజల సమస్యలను తెలుసుకుటున్న ఎమ్మెల్యే పి.రవీంద్రనాథ్‌రెడ్డి

అర్హులైన ప్రతి రైతుకు పరికరాలు అందిస్తాం

వీరపునాయునిపల్లె : అర్హులైన ప్రతి రైతుకు రాయితీతో వ్యవసాయ పరికరాలు అందజేస్తామని ఎమ్మెల్యే రవీంద్రనాథ్‌రెడ్డి అన్నారు. సోమవారం మండలంలోని సంగాలపల్లె గ్రామంలో గోశాల ప్రాంగణంలో జిల్లా నీటి యాజమాన్య సంస్థ పథకం ద్వారా రైతులకు మంజూరైన వ్యవసాయ పనిముట్ల పంపిణీ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వం రాయితీతో అందిస్తున్న పథకాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. రాష్ట్రంలో ప్రతి రైతు సంతోషంగా ఉండాలన్నదే ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రధాన లక్ష్యమన్నారు. రాయలసీమ ప్రాంతం కరువు ప్రాంతగంగా గుర్తింపు పడిందని ఈ ప్రాంతాన్ని సశ్యశ్యామలంగా మార్చాలన్న సంకల్పంతో ఎన్‌టీ రామారావు గాలేరు–నగరి సుజల స్రవంతి పథకానికి శ్రీకారం చుట్టడం జరిగిందన్నారు. ఆయన తరువాత పదవుల్లో కొనసాగిన ముఖ్యమంత్రులు ఈ పథకాన్ని నిర్వీర్యం చేశారన్నారు. వైఎస్ రాజశేఖర్‌రెడ్డి ముఖ్యమంత్రి అయ్యాక మళ్లీ ఈ పథకం పురుడు పోసుకొందన్నారు. అనంతరం గంగిరెడ్డిపల్లె, యరమలపల్లె, ఎస్.పాలగిరి రైతులకు వ్యవసాయ పనిముట్ల పంపిణీ చేశారు. కార్యక్రమంలో మండల అధ్యక్షుడు రఘునాథరెడ్డి, రాష్ట్ర మైనింగ్ డైరెక్టర్ వీరప్రతాప్‌రెడ్డి, సివిల్ సప్లై డైరెక్టర్ గోపాల్‌రెడ్డి, డ్వామా పీడీ యదుభూషణ్‌రెడ్డి, ఏపీడీ సోమశేఖర్‌రెడ్డి, జిల్లా నీటి యాజమాన్య సంస్థ ప్రాజెక్టు ఆఫీసర్ కళ్యాణి, మార్క్‌ఫెడ్ అధికారి విజయ్‌కుమార్, నాయకులు, కార్యకర్తలు, రైతులు పాల్గొన్నారు.

ప్రభుత్వ గృహాలకు భూమిపూజ

గంగిరెడ్డిపల్లె గ్రామంలో ఎంతో కాలంగా పెండింగ్‌లో ఉన్న పక్కాగృహాలకు సంబంధించి ఇళ్ల పట్టాల సమస్యను సోమవారం ఆయన పరిష్కరించారు. అంతే కాకుండా వాటి నిర్మాణం కొరకు భూమి పూజ చేశారు. త్వరితగతిన గృహాలు పూర్తి చేయాలని లబ్ధిదారులను ఆయన కోరారు.

ఉచిత శిక్షణకు దరఖాస్తు చేసుకోండి

పులివెందుల రూరల్ : పట్టణంలోని న్యాక్ (నేషనల్ అకాడమి ఆఫ్ కన్‌స్ట్రక్షన్)లో వివిధ కోర్సులలో ఉచిత శిక్షణకు నిరుద్యోగ యువతీయువకులు దరఖాస్తులు చేసుకోవాలని న్యాక్ అకాడమీ ఇన్‌చార్జి రాకేష్ తెలిపారు. సోమవారం ఆయన తెలుపుతూ న్యాక్‌లో సర్వేయర్, ఎలక్ట్రీషియన్, కుట్టు మిషన్, మెకానిక్ తదితర కోర్సులకు సంబంధించి 60 రోజులపాటు ఇచ్చే శిక్షణ కార్యక్రమాన్ని అర్హులైన నిరుద్యోగ యువత సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ శిక్షణకు 18 ఏళ్ల నుంచి 30 ఏళ్ల వయస్సు ఉన్న వారు ఆధార్, రేషన్ కార్డు, విద్యార్హత సర్టిఫికెట్లు, నాలుగు కలర్ పాస్‌పోర్ట్‌సైజ్ ఫొటోలతో న్యాక్ సెంటర్‌లో సంప్రదించాలన్నారు. ఇతర వివరాలకు 9000517637 నెంబర్‌కు సంప్రదించాలన్నారు.

ప్రజల సమస్యల పరిష్కారానికి కృషి చేయాలి

కమలాపురం : అన్ని శాఖల మండలస్థాయి అధికారులు ప్రజలకు అందుబాటులో ఉండి వారి సమస్యలు పరిష్కరించాలని మండల స్పెషలాఫీసర్ నరసింహారెడ్డి తెలిపారు. సోమవారం కమలాపురం–3 సచివాలయంలో నిర్వహించిన స్పందన కార్యక్రమంలో ప్రజల నుంచి ఆయన ఫిర్యాదులు స్వీకరించారు. సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి స్పందన కార్యక్రమాన్ని ప్రతిష్టాత్మకంగా చేపట్టారని తెలిపారు. ప్రజలకు ప్రతి అధికారి అందుబాటులో ఉండి వారి సమస్యలు పరిష్కరించడానికి కృషి చేయాలన్నారు. ముఖ్యంగా జగనన్న కాలనీల్లో జరుగుతున్న గృహాల నిర్మాణాలను వేగ వంతం చేయాలన్నారు. సంబంధిత అధికారులు పర్యవేక్షించి వసతులు కల్పించి నిర్మాణ పనులు త్వరితగతిన పూర్తి అయ్యేలా



మాట్లాడుతున్న మండల స్పెషలాఫీసర్ నరసింహారెడ్డి

చూడాలన్నారు. అలాగే అర్హులుగా ఉన్న ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందించాల్సిన బాధ్యత మనపై ఉందన్నారు. కార్యక్రమంలో తహసీల్దార్ అలీఖాన్, హౌసింగ్ ఏఈ ప్రతాప్‌రెడ్డి, ఐసీడీఎస్ సూపర్‌వైజర్లు జయకుమారి, షంషాద్ బేగం, పంచాయతీ సెక్రటరీ ప్రణీత్‌రెడ్డి, వివిధ శాఖల సిబ్బంది పాల్గొన్నారు.